# జిల్లాలో ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు







జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

సోమవారం | 15 | సెప్టెంబర్ | 2025 • పేజీలు : 3





## జాతీయ రహదారుల నిర్మాణ పనుల

# భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- జిల్లాలో పురోగతిలో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూ సేకరణ సమస్యలపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఖమ్మం–దేవరపల్లి నాగపూర్–అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం–దేవరపల్లి రహదారికి ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్ కొరకు 6.22 ఎకరాల భూసేకరణ చేయాలన్నారు. ఇందులో 3.16 ఎకరాలకు ఇప్పటికే అవార్డ్ పాస్ చేసినట్లు, మిగతా 3.06 ఎకరాలకు భూసేకరణ కు చర్యలు వేగవంతం చేయాలన్నారు.మేజర్ బ్రిడ్జి, వియుపి లు ఈ నవంబర్ లోగా,ఆర్ఓబి డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. కొదుమూరు వద్ద 400కెవి ఇహెచ్ టి షిఫ్టింగ్ పనులు రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమావేశమై పూర్తిచేయాలన్నారు.నాగపూర్–అమరావతి ప్యాకేజి–1 మరియు 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ లోగా పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎన్ హెచ్ఏఐ పిడి లు రామాంజనేయ రెడ్డి,దివ్య,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4625 కేసులు పరిష్కారం


### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 4625 కేసులు పరిష్కరమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 52 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 4625 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు –712, ఈ పెట్టి కేసులు –775,డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు – 2972, మైనర్ డ్రైవర్ కేసులు–8, సైబర్ కేసులు –158 పరిష్కరించడం ద్వారా 52,11,246 రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హాస్టల్ విద్యార్థుల పై

# వంట మనిషి దాష్టికం



**పెనుబల్లి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి ):** వర్షంలో కబడ్డీ ఆడుతున్నారని నెపంతో విద్యార్థులను చితకబాదిన వైనం పెనుబల్లి మండల కేంద్రంలోని వి ఎం బంజర్ ఎస్సీ హాస్టల్ కు చెందిన వంట మనిషిఆదివారం చితకబాదాడు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సెలవు దినం కావడంతో విద్యార్థులు ఆవరణలోని ఆటలాడుకుంటున్నారు. ఇది గమనించిన వంట మనిషి ప్రజలు బురదలో ఆటలాడుతున్నారంటూ కర్ర పుచ్చుకొని విద్యార్థులను చితకబాదాడు. కొందరు విద్యార్థులకు మొహంపై, వీపు పై వాతలు తేలాయి. వంట మనిషి చేతిలో దెబ్బల తిన్న విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫోన్ చేసి రప్పించుకున్నారు. పిల్లల ఒంటిపై దెబ్బలు చూసి విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందలించకుండా కర్ర తీసుకొని ఇష్టం వచ్చినట్లు కొట్టడం ఏమిటని వాపోతున్నారు. విద్యార్థులపై వంట మనిషి చేయి చేసుకోవడం పట్ల ఎస్సీ హాస్టల్ వార్డెన్ ను చరవాణి ద్వారా మీడియా ప్రశ్నించగా విద్యార్థులను విచారించి వంట మనిషి పై చర్య తీసుకుంటానని తెలిపారు.

## వ్యభిచార గృహంపై

# పోలీసుల మెరుపు దాడి



**బోనకల్, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో నిమ్మతోట మంగమ్మ గృహంలో వ్యభిచారం జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్,స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు.ఈ దాడిలో విటుడు,బాధిత మహిళ, నిర్వాహకురాలు మంగమ్మ ఉన్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతోందన్న సమాచారం మేరకు ఈ దాడులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# జీళ్ళచెరువులో నాలుగు కుటుంబాలకు ఆత్మీయ భరోసా అందజేత



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు, గోపాలరావుపేట road గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద రూ.10వేల చొప్పున రూ. 40వేలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం అందజేశారు. ముందుగా చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భరోసా డబ్బులను అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి పుల్లయ్య, కాసాని వెంకన్న, లక్ష్మయ్య, ఉపేందర్, నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**జుజ్జులరావుపేటలో...** కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో ఇటీవలే మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శీనన్న ఆత్మీయ భరోసా డబ్బులను పంపిణి చేశారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతామన్ననుకు మారుపేరుగా నిలుస్తుంది అని వారు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, చెన్నా మోహన్, శేఖర్ రెడ్డి, జిల్లపల్లి ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ సభ్యుడు మృతి

- **నివాళులర్పించిన పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్.**



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి:** మండలంలోని మునిగేపల్లి గ్రామంలో ఆదివారం సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు అయినాల వెంకటేశ్వర్లు (56) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండు రమేష్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ముందుగా డాక్టర్ వెంకటేశ్వర్లు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మాతరావు, షేక్ .బషీరుద్దీన్, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, సిపిఎం గ్రామ శాఖ సభ్యులు, సిపిఎం సానుభూతిపరులు పాల్గొని నివాళులర్పించారు.

# తెలంగాణా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మంలో 'ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' ఆధ్యాత్మిక సభాకార్యక్రమం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక మానవతా రక్షతి రక్షితా నినాదంతో, మానవతా సమాజ స్థాపనే లక్ష్యంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో, భక్తులు స్ఫూర్తి కుటుంబం తెలంగాణ ట్రస్ట్ ఏర్పాటు చేసి, పలు సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఆ క్రమంలోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని శ్రీ నగర్ కాలనీలోని ఎస్. ఆర్. కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' పేరుతో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస్ హాజరయ్యారు. సభనుద్దేశించి వారు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులనీ, మానవతా విలువలు, మంచి అలవాట్లు బాల్యంలోనే చొప్పించాలని తెలియజేసారు. స్ఫూర్తి కుటుంబం-ట్రస్ట్ ద్వారా మానవత్వాన్ని ప్రచారించడం హర్షించదగ్గర విషయమని కొనియాడారు. శ్రీ గురు విశ్వస్ఫూర్తి సుమారు నాలుగు పదుల గ్రంథాలు రచించారు. మనిషి, మానవ సమాజానికి సంబంధించి అన్ని విషయాలు, అలాగే ఆధ్యాత్మిక సంబందిత విషయాలు, సాధన విధానాలు ఎన్నో పొందుపరచారు.వారందించిన ఆ జ్ఞానభండాగారాన్ని, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభా కార్యక్రమాల ద్వారా మానవజాతికి అందిస్తున్నారని శ్రీ తంబూరి దయాకర్ రెడ్డి తెలియజేసారు. మ నిషి, మ న సు, జీవిత ం, కుటుంబం, సమాజం, నేటి బాలల పట్ల కుటుంబ సమాజ బాధ్యత,ప్రాక్టికల్ ఫిలాసఫీ,రిలీజియస్ హ్యూమానిటీ అనే అంశాలపై సభికులు ఉపన్యసించారు.మానవత్వం ఆచరణలో తీసుకురావాలని, ప్రతి మనిషి సాటి మనిషిని, మనిషిగ గుర్తుంచి,గౌరవించడం మానవత్వం అని, దాన్ని ఆచరణలో నిరూపించు కోవాలని, మానవత్వ సమాజ స్థాపన అనే మహా యజ్ఞం కొరకు అందరూ భాగస్వామ్యం కావాలని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆళ్ళ రాజేష్ పిలుపునిచ్చారు.మనిషిలో పశుత్వం, క్రూరత్వంతో పెరిగి,మానవజాతి మనుగడకే ప్రమాదం పొంచి వున్న నేటి సమాజంలో, మనిషిలో మానవత్వం పెంపొందించాలనీ, సమాజంలో ఆత్మీయత స్థాపన జరగాలనేది శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశయమని, డిప్యూటీ సివిల్ సర్జన్ డా.రామారావు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు కె.రాధాకృష్ణ, వి. విక్రమ్, ఎన్. సురేష్,జె. రవింద్రబాబు, రిటైర్డ్ స్కిన్ స్పెషలిస్ట్ డా. విమల, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ గోపాల్,జె.వెంకటేశ్వరరావు, జోనల్ ఇంచార్జి శ్రీ ఎన్. రవికుమార్ తదితరులు విచ్చేసి సభలో పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి





**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం పలు గ్రామాల్లో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. చౌటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూకల మల్లయ్య కుమారుడు సాయి ఇటీవలే మృతి చెందగా ఆయన ఇంటికి వెళ్ళి నూకల మల్లయ్యను పరామర్శించారు. అనంతరం పెరికసింగారం గ్రామంలో తిప్పని భుజంగారెడ్డి, ఆవుల మురళీలు, దేవునితండా గ్రామానికి చెందిన బానోతు రాందాస్ అనారోగ్యం బాధపడుతుండగా వారి ఇండ్లకు వెళ్ళిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, మాజీ ప్రజా ప్రతినిధిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రమణారెడ్డి

**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి:** ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన బజ్జూరి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. రమణారెడ్డి అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉద్యోగస్తుల సమస్యలపై చురుకుగా పరిష్కరిస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఇరిగేషన్ ఉద్యోగస్తులు అందరూ కలిసి రమణారెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే పాలేరు గ్రామానికి చెందిన దాసరి వాసుదేవరాజు ఉపాధ్యక్షులుగా ఎన్నికైయ్యారు. ఎన్నిక పత్రాన్ని రాష్ట్ర టిజిఓ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జెఎసి సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదల శ్రీనివాసరావు, టీఎన్జీవో ఎలక్షన్ ఆఫీసర్ బెజ్జంకి ప్రభాకరాచారి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామి ఇచ్చారు. తనపై నమ్మకంతో వరుసగా రెండవ సారి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఉద్యోగులందరికి, సంఘం జిల్లా, రాష్ట్ర బాధ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. మీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని హామి ఇచ్చారు. రమణారెడ్డి ఎన్నిక పట్ల కూసుమంచి మండల ప్రజలు, పాలేరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# బీసీల 42% రిజర్వేషన్స్ సాధన కె ఆమరణ నిరహారా దీక్ష

- నారాయణ వరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం ఖమ్మం నగరంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 26న తెలంగాణ రైతంగా సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని బీసీల కోసం ఆమరణ నిరహార దీక్ష చేస్తున్నట్లు శ్రీనివాస్ ప్రకటించారు. బీసీల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం అని ఇక పోరాటం చేయకపోతే బీసీల తలరాతలు మారవని అటో, ఇటో తేల్చుకోవాల్సిన సమయం అసన్నమైంది అని అన్నారు.భవిష్యత్ తరాల కోసం ఈ పోరాటంలో అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కలిసి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బీసీల కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని ఇక వెనకడుగు వేయబమని శ్రీనివాస్ తీసుకుని నిర్ణయం చాలా గొప్పదని శ్రీనివాస్ కి మద్దతుగా రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సంఘం నాయకుల్ని సమీకరిస్తానని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు మాట్లాడుతూ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించడం ద్వారా భవిష్యత్ తరాలకు న్యాయం జరుగుతుందని అందుకోసం శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయం ఖమ్మం జిల్లాలో ఒక పెను విప్లవానికి దారి తీయాలని ఈ పోరాటంలో నిత్యం తన వెంటే ఉంటామని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు తెలూరి రమేష్ మాట్లాడుతూ ఈ ఉద్యమంలో ఈ పోరాటంలో విద్యార్థులు యువత పెద్ద ఎత్తున కదిలి రావాలి అన్నారు, ప్రధాన కార్యదర్శి మసనం శివరామ కృష్ణ మాట్లాడుతూ పెద్ద ఎత్తున బీసీలను సమీకరించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోజిల్లా కార్యదర్శి శివ నాగేశ్వరరావు ఖమ్మం పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మూడేపల్లి వెంకటాచారి,అమృతం మల్లికార్జున ,కూరపాటి సతీష్ బొల్లికొండ వెంకన్న ,గడ్డంభాను కృష్ణమూర్తి , కమర్థపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐ యు ఎం ఎల్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రూపాయి చెల్లించలేదని, కళాశాల యాజమాన్యాలకు ఇబ్బందిగా మారినందున వారు ప్రభుత్వంతో పోరాడటానికి సిద్ధమవుతున్నారని,భారీ బకాయిల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని, పేద విద్యార్థులు మరియు యాజమాన్యం రోడ్డు ఎక్కే పరిస్థితి వచ్చిందని,ఈ నెల 15 వ తేదీ నుండి, కళాశాల యాజమాన్యం బందుకు పిలుపు ఇచ్చారని దీంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని,విద్యార్థులు ఫీజు రియంబర్స్ మెంట్ మీద ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని,విద్యార్థులకు కష్టాలను తీరుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్యార్థులను అష్ట కష్టాలు పెడుతుందని ఆయన అన్నారు.పేద మధ్యతరగతి విద్యార్థులు అందరూ కూడా ఫీజు రియంబర్స్ మెంట్ పథకం పై ఆధారపడి చదువుకుంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ₹ 8,200 కోట్ల బకాయిలకు చెల్లించాలని మరియు విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రెహ్మాన్, సర్వర్ పాషా సిటీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా

- పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం





**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన తిరుమలాయపాలెం మండల పరిధిలోని తాళ్ళచెరువు, తిరుమలాయపాలెం, పిండ్రిప్రోలు, కేశవాపురం, అజ్మీర తండా, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, పాతర్లపాడు, హైదర్ సాయిపేట, చంద్రు తండా, గోల్ తండా, జోగులపాడు, మేడిద పల్లి, ఏలువారిగూడెం, బీరోలు, బచ్చోడు, బచ్చోడు తండా, జూపెడ, కాకరవాయి, సోలిపురం, సుద్దవాగు తండా, రఘునాథ పాలెం, సుబ్లేడు, హస్నాబాద్, మహమ్మదాపురం, ఇస్లావత్ తండా, గ్రామాలకు చెందిన ఒక్కొక్క కుటుంబాలకు 10000 రూపాయలు చొప్పున 70 కుటుంబాలకు సుమారు 7 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వనవాసం నరేందర్ రెడ్డి, నల్లమల్ల ప్రతాప్, జడల నగేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్, బత్తుల రవికుమార్, ఉన్నం రాజశేఖర్, తాటికొండ కిరణ్, రామసహాయం అరవింద్ రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, మిరియాల విక్రమ్ రెడ్డి, ఎంపిటిసిలు గోళ్ళ లింగయ్య, గుగ్గిళ్ళ అంబేద్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, షేక్ సైఫుద్దీన్, లంజపల్లి శ్రీనివాస్, హలావత్ శ్రీనివాస్, పంది అంజయ్య, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య, గూడూరు ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, రావూరి యాకుబ్ రావు, చామకూరి శ్రీనివాస్, పప్పుల సుధాకర్, బోడ బాలాజీ, దొడ్డ గురవయ్య, జడల రమేష్, సోమనబోయిన మహేష్. తిమ్మిడి వెంకట్, బెజ్జనబోయిన నరేష్, ఉపేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్, రాంబాబు, శ్రీను, పుసులూరి సురేష్, షేక్ సలీం, చీకటి శ్రీను, ఫయాజ్, బానోతు రాజేష్, సిమ్లా, పోలే పొంగు నరసింహారావు, ఉపేందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ కు పితృవియోగం

- సిరిగద్దే ముత్తయ్యకు నివాళులర్పించిన ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మండల బీసీ నాయకుడు మాజీ సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ తండ్రి సిరిగద్దే ముత్తయ్య అనారోగ్యంతో ఆదివారం తెల్లవారు జామున చనిపోగా వారి పార్థివ దేహానికి సందర్శించి పూలువేసి నివాళులర్పించిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ముత్తయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, బత్తుల రవికుమార్, చీమ లక్ష్మయ్య, శ్రీధర్, గద్దల వెంకట్రావు, ఉడుగు ఉపేందర్ రెడ్డి, గుంతేటి వెంకటేశ్వర్లు, వీరబాబు, ఖాధర్ బాబు, శ్రీను, మాజీ సర్పంచ్ తమీర వెంకటరెడ్డి, మట్టా కృష్ణారావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, మండల కాంగ్రెస్ నాయకులు బత్తుల రవి కుమార్, గుగ్గిల అంబేద్కర్, తాటికొండ కిరణ్, మాజీ ఎంపిటిసి గోళ్ళ లింగయ్య, చీమ లక్ష్మయ్య, కర్నాటి శ్రీను, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, పోలేపొంగు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్&బిజీఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు అన్నారు.ఉదయం సెషన్ లో చేపట్టిన థియరీ పరీక్షకు 129 మంది అభ్యర్థులకు గాను 128 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయినట్లు,మధ్యాహ్నం నిర్వహించిన ప్లాటింగ్ పరీక్షకు 205 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, సిపిఓ ఏ.శ్రీనివాస్ లు చేపట్టారని కలెక్టర్ అన్నారు.

# త్రివేణిలో ఘనంగా హిందీ దినోత్సవం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. జాతీయ భాషగా హిందీ ప్రకటింపబడిన కారణంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీని జాతీయ హిందీ భాషా దినోత్సవం గా జరుపుకుంటారు. ఉత్తర దక్షిణ భారతదేశాల మధ్య భాషా సాంస్కృతిక వారధిగా హిందీ భాషను మన ప్రభుత్వం గుర్తించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి భారత దేశ సాంస్కృతిక మరియు సామాజిక వారధిగా ఉత్తర దక్షిణ భారతదేశంలో ప్రజలు మేమంతా ఒకటే అనే భావనను పెంపొందించుకుంటూ త్రిభాషా సూత్రాన్ని అనుసరించి విద్యను అభ్యసిస్తూ ఉన్నారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవడం వల్ల భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా మనం మనగలమని అన్నారు హిందీ భాష భారతీయులందరి భాష అని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీల్లోని విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.